# రాగదర్పణం

— ఎన్. భారతీదేవి

స్వప్న నాజూకయిన నవనాగరిక యువతి సహజ సౌందర్యంతో అందానికి తగిన అలంకరణతో తటిల్లతలా మెరిసిపోతూ ఏ సమయంలో చూసినా చిరునవ్వుతో కనిపిస్తుంది భర్త జయరాంకు స్వప్నలాంటి భార్య దొరకటం తనదృష్టం అని మురిసిపోతుంటాడతను ఎంతన్యోన్యంగా ఉండే భార్యాభర్తల మధ్యయినా అప్పుడప్పుడు చిరుకలహాలు రావటం సహజం సంసారంలో చిన్న చిన్న ప్రణయ కలహాలొస్తే నేచ్రిల్‌గా ఉంటుంది కోపాలూ తాపాలూ అలకలూ సంజాయిషీలు అన్నీ అయిం తర్వాత భార్యాభర్తలు ఏకం కావటం నిజంగా అదొక మాటల కందని మధురానుభూతి

స్వప్నకూ జయరాంకూ పెళ్లయి అయిదు సంవత్సరాలయింది కాలమానం తెలియని ప్రణయానికి హృదయపు వాకిళ్ళు తెరిచి అన్ని సంవత్సరాలయినా క్షణాల్లా గడిచిపోతున్నాయి వాళ్ల మధ్య రోజులు

స్వప్నకున్న ప్రపంచం చాలా చిన్నది అందులో భర్త ముద్దులు మూటలు గట్టేబాబు ఆమె ఆ ముగ్గురి మధ్యా సున్నితమయిన ప్రేరాగపు దారాలు అల్లుకున్నాయి ఏ బందం తెగినా ఆమె భరించలేదు హాయిగా ఆనందంగా సాగిపోతున్న వాళ్ల సంసార నౌక అనుమానం అనే తుపాను తాకిడికి గురయింది స్వప్న మనస్సులో ఏదో వెలితేర్పడింది

అంతకు ముందప్పుడప్పుడు చిరుకలహాలు వాళ్ల మధ్యచోటు చేసుకున్నా ఇంద్ర దనుస్సులా మెరిసి అంతలోనే మాయమయ్యేవి

అలాంటిది వాళ్ల మధ్య గొడవ మొదలయి మూడు వారాలయినా ఇంతవరకూ రాజీ కుదరలేదు

సాయంత్రం అయిదుగంటలయింది జయరాం కోసం ఎదురు చూస్తూ ఆరుబయిట పొగడ చెట్టు కింద కూర్చుంది స్వప్న అతనింటికి రానంతసేపూ రాలేదని ఎదురు చూడటం వచ్చిం తర్వాత ముఖం తిప్పుకు వెళ్ళటం

జయరాం ఏదయినా భరించగలడు గాని స్వప్న తనను నిర్లక్ష్యం చేస్తే మాత్రం భరించలేడు

భార్యాభర్తల మధ్య ముఖ్యంగా ఉండవలసింది ఒకరి పట్ల ఒకరికి నమ్మకం ఆ నమ్మకమే ప్రేమకు పునాది

ఆరు గంటలు దాటింధి. జయరాం రాలేదు. స్వప్నకు చెప్పలేనంత దిగులుగా ఉంది మనస్సులో ఎన్నో రకాల అనుమానాలు

ఆ రోజు నేనే తొందర పడ్డానేమో నా అర్థంలేని కోపం ఆవేశం మూలంగానే ఆయనకు దూరమయ్యాను నాకి శాస్తి జరగాల్సిందే అలా అనుకోగానే వాళ్ళ మధ్య జరిగిన సన్నివేశం మనస్సులో మెదిలింది

అప్పుడే ఆఫీసు నుంచి వచ్చిన జయరాం వరండాలో ఉన్న ఈజీ చెయిర్‌లో కూర్చున్నాడు

భర్త ముఖంలో కనిపించే ఏ చిన్న మార్పయినా గుర్తించ గలదు స్వప్న టీ కప్పు అందిస్తూ ఎందుకండీ! అలా ఉన్నారు? అనడిగింది

ఏంలేదు స్వప్నా!

ఏ కారణం లేకుండా ఎందుకలా ఉంటారు?

స్వప్నా! నువ్వు బాదపడే విషయాలు చెప్పి నిన్ను బాద పెట్టటం కంటే చెప్పకుండా ఉండటమే మంచిదని నేననుకుంటాను ఇన్ని సంవత్సరాల మన దాంపత్య జీవితంలో ఈ ఒక్క విషయంలోనే నన్నపార్థం చేసుకుంటున్నావు అన్నాడు జయరాం బాదగా

మన మధ్య ఏ అరమరికలూ ఉండకూడదండీ! తాత్కాలికంగా నేను బాదపడినా మీ కౌగిలిలో అన్నీ మరిచిపోతాను చెప్పండీ! ఎందుకలా ఉన్నారు? లాలనగా అడిగింది

మా నాన్నగార్కి అర్జంటుగా వెయ్యి రూపాయలు కావాలంట డబ్బు పంపమని ఇప్పటికే రెండు లెటర్సు వ్రాసారు నా దగర డబ్బెక్కడుంది? ఏం చెయ్యాలి?

స్వప్న ముఖంలో ఉన్న ప్రశాంతత ఎగిరి పోయింది ఆ స్థానంలో కోపం చోటు చేసుకుంది

నాకు తెల్సు ఆ ముసలాయన మనల్ని ప్రశాంతంగా బ్రతక నివ్వడు రెండు నెలల క్రితమేగా వెయ్యి రూపాయలు పంపారు ఆ బాకీయే ఇంతవరకూ తీర్చలేదు మనం మళ్ళీ ఇప్పుడు ఎక్కడి నుంచి తెచ్చి పంపుతాం? ఇంటద్దెలు ఎనిమిది వందలొస్తాయి పొలంమీద కౌలు డబ్బు వస్తుంది ఇవన్నీ చాలక ప్రతిసారి డబ్బు పంపమని ఉత్తరాలమీద ఉత్తరాలు రాయటం ఆ ముసలాయన బ్రతికున్నంతవరకూ మనకే కోరికలూ తరవు అంది స్వప్న కోపంగా

"నువ్విలా మండిపడతావనే చెప్పలేదు."

"అంటే నాకు చెప్పకుండానే పంపాలనుకున్నారా? స్వప్న కళ్ళలో నీళ్ళుబుకుతున్నాయి

ఎందుకలా ఆవేశపడతావు స్వప్నా నీకు తెలియకుండా నేనెప్పుడయినా పంపించానా? అనునయంగా అన్నాడు జయరాం

అస్సలు విషయం చెప్పండి ఇప్పుడు పంపాలనుకుంటున్నారా? తీక్షణంగా భర్త వైపు చూస్తూ అంది

చాలా అవసరం అర్జంటుగా పంపమని వ్రాసారు నాన్న తమ్ముడు చదువుకు చాలా డబ్బు ఖర్చవుతుంది స్వప్నా! నీ కిష్టమయితే ఈ ఒక్కసారికి పంపాలనుకుంటున్నాను

ఎక్కడి నుంచి తెచ్చి పంపుతారు అప్పు చేసిగా? మీ నాన్నగారి పుణ్యమా అంటూ అప్పులు చెయ్యటం నోట్లు రాయటం అలవాటయింది మీకు అప్పు చెయ్యటం తేలికేనండి కానీ దాన్ని తీర్చటం ఎంత కష్టం సంపాదించింది కాస్తా ఆయనకు పంపటమే సరిపోతుంది మనం వయస్సులో ఉన్నాం మనకీ కోరిక లుంటాయి ఖరీదయిన బూట్లు కొనుక్కోవాలని మూడు సంవత్సరాల నుంచి అనుకుంటున్నారు గానీ కొనుక్కో గలిగారా? జీతంలో సగం చేసిన అప్పులకు వడ్డీలు కట్టటమే సరిపోతుంది నగలూ చీరలూ కావాలని నేనెప్పుడడగలేదు నా భర్త సంపాదనలో రెండు బంగారు గాజులు చేయించ కోవాలని కాపురాని కొచ్చిం దగ్గర్నుంచి అనుకుంటున్నాను చేయించుకోలేక పోయాను సంపాదనంతా మీ నాన్నకూ అప్పులు మనకా? ఇలా ఎంతకాలమండీ మీ అమ్మా నాన్నగారు ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతుంటే వాళ్ళకు డబ్బులు పంపటం సహజం అంతేగాని ఈ వయస్సులో కూడా తాగుడుకూ జల్సాలకూ ఖర్చు పెట్టే మీ నాన్నకు అప్పు చేసి డబ్బు పంపటం పొరపాటు బాధ్యత తెలియకుండా ఉన్న ఆస్థినంతా పాడు చేసి ఇప్పుడు మనల్ని బాధపెడుతున్నాడు అందరి తండ్రులూ తమ సంతానానికి కాస్తో కూస్తో ఆస్థి పంచి పెడతారు మీ నాన్నగారు మాత్రం మీకు అప్పులు పంచి పెడతారు మీ తమ్ముడు డాక్టరయితే మీకు వరిగేదేముంది? అతని భార్యా బిడ్డలు సుఖపడతారు మిమ్మల్నిగానీ మీ ఎల్లల్నిగానీ ఆదుకుంటాడా మీరు అప్పులు

చేస్తూ ఇప్పటికే ఆ ఊబిలో గొంతువరకు కూరుకు పోయారు ఎమండీ! మీకు చివరిసారిగా చెబుతున్నాను ఇక నుంచి మీ నాన్నకు డబ్బు పంపటానికి వీల్లేదు అంది ఖచ్చితంగా

నిన్ను గురించి నేనేమనుకుంటానో తెలుసా స్వప్నా! నా భార్య చాలా మంది ఆడవాళ్ళలాగా నగలూ చీరలూ కావాలని నన్ను బాధపెట్టదు ఆమెకు నా ప్రేమ తప్ప ఇంకేం అక్కర లేదు ఆడవాళ్ళకే తలమానికలాంటి దనుకుంటాను నీ కోపం తాటాకు మంట లాంటిది అది ఎంత త్వరగా వస్తుందో అంత త్వరగా పోతుంది నీకు తెలియకుండా ఎం చెయ్యాలన్నా నాకు మనస్కరించదు ఈ ఒక్కసారికి పంపిస్తాను

ఇన్ని చెప్పినా ఇంకా డబ్బు పంపాలనే అనుకుంటున్నారా?

మా నాన్న బాధ్యత తెలియని వ్యక్తని నాక్కూడా తెల్సు కానీ ఆయనడిగితే పంపకుండా ఉండలేను అది నా బలహీనత కొడుకుగా అది నా బాధ్యత స్వప్నా ఆయనకు వయస్సయి పోయింది నన్ను చదివించి ప్రయోజకుడిని చేసింది ఆయనేగా? వార్ధక్యంలో ఎల్లల మీద ఆధార పడతారు పెద్ద వాళ్ళు ప్లీజ్! నన్నర్థం చేసుకోవటానికి ప్రయత్నించు బాధగా వేదనగా పలికింది జయరాం గొంతు

స్వప్నకోపం రెట్టింపయ్యింది చూడండి! ఒక్క రూపాయికూడా పంపటానికి వీల్లేదు జీతంలో కట్టింగులుపోను మిగతా పదమూడు వందలు నాకివ్వాలి ఒక్కవంద తక్కువయినా నేనొప్పుకోను అంది ఖచ్చితంగా


అలాగే స్వప్నా! నువ్వూ అందరిలాంటి ఆడదానివేగా? నీక్కావలసింది డబ్బేగాని నా మనస్సు పడేబాధ నీకక్కరలేదు కన్న తండ్రి ఆయనర్థం చేసుకోకపోయినా నేను బాధపడటం లేదు నా మనస్సులో మనస్సుగా నా ఊపిరిలో ఊపిరిగా నిలిచిన నువ్వర్థం చేసుకోలేకపోయావని బాధపడు తున్నాను సరే స్వప్నా! నీ ఇష్ట ప్రకారమే జరుగుతుంది బాధగా అంటూ లేచి ఎయట కెళ్ళాడు

నేను ఆయన చెప్పిన దానికల్లా తలూపుతుంటే బాధ్యత తెలియకుండా పోయింది రెండు రోజులు బాధపడ్డా వెయ్యి రూపాయలు అప్పు మాత్రం ఉండదు అనుకుని తృప్తిపడింది స్వప్న


ఆ రోజు నుంచి సాయంత్రం అయిదున్నర కల్లా ఇంటికొచ్చే జయరాం రాత్రి తొమ్మిది గంటలు దాటిం తర్వాత వస్తున్నాడు అనుమానం మొదలయింది స్వప్న మనస్సులో అసూయ జ్వాలల్లో కాలిపోతూ విచక్షణా జ్ఞానాన్ని కోల్పోయింది వంటి గంటకు కారేజి తీసుకెళ్ళటానికి వచ్చే ఆఫీసు కుర్రాడిని మాటల్లో పెట్టి ఆరాతీసె జయరాం పని చేసే ఆఫీసులో రాధనే అమ్మాయి పని చేస్తుందని ఆ అమ్మయితో చాలా చనువుగా ఉంటాడనీ జయరాంతో ఆ అమ్మాయి కూడా అలాగే చనువుగా ఉంటుందని తెలిసింది అనుమానం అనే బీజం మనస్సులో మొలకెత్తకుండ నే ఉండాలిగానీ మొలకెత్తితే అది మనస్సంతా మర్రి చెట్టులా వ్యాపిస్తుంది మరో ఆలోచనకు చోటు లేకుండా చేస్తుంది స్వప్న మనస్సు మండి పోతుంది కోపం బాధ ద్వేషం ఎన్నో రకమయిన భావాలతో ఏ రోజు కారోజు భర్తకు చేరువ కాలేక పోతుంది ఆలస్యంగా ఇంటికి రావటం తప్ప జయరాంలో ఎలాంటి మార్పు లేదు మాటలతో చేష్టలతో హృదయాన్ని రంజింప జేసే స్వప్న మవునవ్రతం పట్టినట్టుగా తనతో మాట్లాడక పోవటం తనను చూడగానే మనస్సు తిప్పుకోవటం చేస్తుండటంతో పిచ్చి పట్టినట్టుగా ఉంది జయరాంకు మనస్సు మనస్సులో లేక ఆ ఆలోచనల తీవ్రతతో జ్వరం వచ్చి లేచిన మనిషిలా తయారయ్యాడు

ఎక్కడినుంచో గడియారం ఎనిమిది గంటలు కొట్టిన శబ్దం వినిపించింది ఉలికిపడింది స్వప్న

ఆయనింకా రాలేదు ఆ డబ్బు పంపనిచ్చినా పోయేది ఆయన ప్రేమానురాగాల ముందు వెయ్యి కోట్లు కూడా సరితూగవు నన్నెంత ఉన్నతంగా ఊహించు కున్నారో నేను చేసిన పనికి అంత అంథపాతాళానికి దిగిపోయాను ఆడవాళ్ళకే



## గడుసులోకం —బాబు




తలమానికలాంటి దానివనుకుని గర్వపడతా నన్నారు ఆయన్నుంచి అంత విలువయిన ఎహుమతిని అందుకున్న తర్వాత నాకేం కావాలి? కన్న తండ్రి కంటే కూడా నాకే విలు విచ్చినందుకు నేనెలా ప్రవర్తించాల్సింది? ఆయన మనస్సు నొప్పించకుండా నా కిష్టం లేని విషయాన్ని సౌమ్యంగా చెప్పాల్సింది కోపంతో అరిచి ఆయన్ని బాదపెట్టి నేను సాదించిం దేముంది ఇన్ని రోజుల నుంచి మనశ్శాంతి నిద్ర తిండిలేక బాదపడటం తప్ప ఆయన ప్రేమకు దూరమయి చిత్రవద అనుభవిస్తున్నాను డబ్బు కంటే ప్రేమ విలువయినదని తెల్సుకున్నాను ప్రేమ ముందు ఎవి సాటి రావు భర్త సాంగత్యం ఇచ్చే ఆనందం తృప్తి గృహిణి ఇంకెక్కడా పొందలేదు ఇంకెప్పుడూ ఇలాంటి ఎచ్చి పనులతో ఆయన్ని బాదపెట్టను

తొమ్మిది గంటలు కాపటం జయరాం ఇంట్లో అడుగు పెట్టటం ఒకేసారి జరిగింది

జయరాం బెడ్ రూములో కెళ్ళి బట్టలు మార్చు కుంటున్నాడు ఒక్క ఉదుటున అతని గుండెల మీద వాలిపోయి వెక్కి వెక్కి ఎడ్చింది స్వప్న

ఎందు కేడుస్తున్నావు? ఎం జరిగింది? ప్లీజ్! నీ ఎడుపు నేను చూడలేను అసలేం జరిగిందో చెప్పు అనునయంగా ఓదార్పుగా అన్నాడు

నన్ను క్షమించండి ఇంకెప్పుడూ మీ మాట కెదురు చెప్పను మీ నాన్న కెంత డబ్బయినా పంపండి ఇన్ని రోజుల నుంచి మీ అనురాగానికి దూరమయి నేనెంత బాదపడ్డానో మీకు తెలియదు నాకు మీ ప్రేమ తప్ప ఇంకేం అక్కర లేదు అంది కన్నీటితో

ఎచ్చిదానా! ఆ విషయం నువ్వు ప్రత్యేకంగా చెప్పాలా నాకు తెలియదను కుంటున్నావా? నీకోసం కొన్న రెండు బంగారు గాజులు తెచ్చాను చూడు అంటూ జేబులో నుంచి

## రాగదర్పణం

ఎర్ర కాగితంలో చుట్టిన బంగారు గాజులు తీసి తనే స్వయంగా ఆమె చేతికి తొడిగాడు

అప్పుచేసి కొన్నారా?

ఒక విధంగా అప్పే లాలనగా ఆమె ముంగురులు నిమురుతూ అన్నాడు

అయితే ఈ గాజులు నాకొద్దు ముందివి షాపులో ఇచ్చి అప్పు తీర్చెయండి అంటూ గాజులు తియ్య బోతున్న స్వప్నను వారించి ఆఫీసులో నాలుగు వేలు లోను తీసుకున్నాను ఆ డబ్బుతోనే ఇవి కొన్నాను జీతంలో మిగిల్చి కొనాలంటే కొనలేను ఇలా అయితే నెలనెలా తర్చటం కదా! తేలికగా ఉంటుంది

నాకీ గాజులొద్దు మారాంగా అంది

మరేం కావాలి? అడిగాడు నవ్వుతూ

మీ ప్రేమ కావాలి మీరు కావాలి అయిదున్నర కల్లా ఇంటికి రావాలి అప్పటి నుంచి మళ్ళీ ఉదయం తొమ్మిది గంటల వరకూ నాతోనే ఉండాలి మీ మాట మీ నవ్వు మీ ప్రేమా నాకే పరిమితం కావాలి ఆ రాదతో మాట్లాడ కూడదు గోముగా అంది

అవును ఆఫీసు విషయాలు నీ కెలా తెల్సు?

ఎలా తెల్సుకున్నానో అడగొద్దు చెప్పటానికి సిగ్గుగా ఉంటుంది అంది గారాంగా

స్వప్నా! అద్దంలో నీ ప్రతిబింబం నువ్వు నవ్వితే నవ్వినట్టు కనిపిస్తుంది ఏడిస్తే ఎడ్చినట్టు కనిపిస్తుంది రుసరుస లాడితే అలాగే కనిపిస్తుంది హృదయమనే రాగ దర్పణంలోకి నువ్వే భావంతో చూస్తే ఆ భావంతోనే కనిపిస్తాను అనుమానపు దృష్టితో చూసావనుకో మోసగాడిలా కనిపిస్తాను కోపంగా చూసావనుకో అలాగే కనిపిస్తాను నా హృదయరాగ దర్పణంలో నీ రూపం తప్ప ఇంకెవరి రూపం కనిపించదు నాకని ఎంచిందంటే అది నీ దృష్టి దోషమే తప్పు నా కోపం కాదు యాక్సిడెంటులో చనిపోయిన రాదా ఎ శ్రీన్నయ్యను నాలో చూసుకుంటుంది రాద నాకు చెల్లెలు లాంటిది

మరయితే ఆలస్యంగా ఎందు కొస్తున్నారు? ఎక్కడి కెళుతున్నారు కళ్ళు విప్పార్చుకుని భర్తను చూస్తూ అడిగింది

అమ్మాయిలతో షికార్లు కెళుతున్నా ననుకున్నావా? అన్నాడు నవ్వుతూ

చెప్పండి గోముగా అంది

మా నాన్నకు డబ్బు పంపటానికి వీల్లేదని శాసించావుగా? ఆయనేమో డబ్బవసరం పంపమని లెటర్ల మీద లెటర్లు వ్రాస్తున్నారు అందుకని నాకు తెల్సిన సేట్ దగ్గర మూడు నెలలు సాయంత్రం పూట ఎకవుంట్సు చూస్తానని చెప్పి వెయ్యి రూపాయలు తీసుకుని మా నాన్నకు పంపాను అందుకే ఆలస్యమవుతుంది

ఇంకెప్పుడూ ఇలాంటి ఎచ్చి పనులు చెయ్యను ఇంటి ఖర్చులు తగ్గించి పొదుపు చేసిన డబ్బు నా దగ్గర వెయ్యి రూపాయ లున్నాయి ఆ డబ్బు తీసుకెళ్ళి ఆ సేట్ కిచ్చి రేపటి నుంచి షాపుకు రావటానికి నాక్కుదరదని చెప్పండి

ఆ ఆలోచన నీకు ముందే ఉండాలి అవసరానికి అతని దగ్గర డబ్బు తీసుకుని ఇప్పుడు కుదర దంటే బావుంటుందా? ఒక నెల గడిచి పోయింది ఇంకా రెండు నెలలయితే అతని బాకీ తీరిపోతుంది ఆ తర్వాత నుంచి అయిదున్నర కల్లా నీ ముందుంటాను సరేనా? అతని మాటల్లో చిలిపితనం తొంగి చూస్తుంది

ఇష్టంగా ప్రియంగా అతని గుండెల్లో వొదిగిపోయింది స్వప్న □